క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ

జనగామ రూరల్: ఫిబ్రవరి 19న శివాజీ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని హింవాహిని జిల్లా అధ్యక్షుడు సంతోష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం కాసోజు రాజేశ్వరాచార్యులు కరపత్రాలను ఆవిష్కరిచారు. పిట్టల సత్యం, నగర అధ్యక్షుడు గాదం రాకేష్, కార్యదర్శి కంచర్ల పవన్‌కళ్యాణ్, ఉదయ్, పగిడిపల్లి రాజు, శ్రీకాంత్, అర్జున్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి



బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని ఇటుకాలపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి రోజు 100 మందికి తగ్గకుండా కంటి పరీక్షలు నిర్వహించాలని, అవసరమున్న వారికి అద్దాలను అందించాలన్నారు. మండల వైద్యాధికారి సిద్దారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీపీ స్వయం సహాయక మహిళా వింగ్



జనగామ: వైఎస్సార్‌టీపీ స్వయం సహాయ సంఘం మహిళా అధ్యక్షురాలిగా జనగామకు చెందిన చెప్యాల వసంతను నియమిస్తూ ఆ సంఘ రాష్ట్ర కో ఆర్డినేటర్ అన్ను చైతన్యరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమెకు నియామకపత్రం అందజేశారు. వసంత మాట్లాడుతూ మహిళా విభాగం మరింత మెరుగు పడేలా పనిచేస్తానన్నారు.

రేపటి నుంచి మహా శివరాత్రి వేడుకలు

కొడకండ్ల: మండలకేంద్రంలోని మహాదేవుని ఆలయంలో 17 నుంచి 19 వరకు శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి దక్షిణమూర్తి తెలిపారు. 17న పుణ్యాహవాచనం, రుద్రాభిషేకం, గణపతి, రుద్ర హోమాలు, 18న మహాశివరాత్రి సందర్భంగా గణపతి, రుద్ర హోమాలు, అభిషేకాలు, శని త్రయోదశి సందర్భంగా స్వామి తైలాభిషేకాలు, రాత్రి శివపార్వతుల కల్యాణం, 19న గణపతి, రుద్ర, పూర్ణాహూతి హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

కడియం సభ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రాజయ్య ఫొటో



స్టేషన్‌ఘన్‌పూర్: ఆరోపణలు.. ప్రత్యారోపణలతో ఉప్పు, నిప్పులా ఉండే.. ఒకే పార్టీలో వైరి వర్గంగా ఉండే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య ఫొటోలు ఒకే ఫ్లెక్సీపై కనిపించడం బీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

అన్నదానం



జనగామ: జనగామ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్ మనవడు ఆరవ్ జన్మదినం పురస్కరించుకుని బుధవారం పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన అభాగ్యులతో పాటు వర్ధన్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. వేముల్ల అభిలాష్ రెడ్డి, మణిదీప్, వినోద్, అశోక్, శశి, మణిరాజ్, జోగు భాస్కర్, కర్రె రాజశేఖర్, రంజిత్, శివ, గుజ్జుల నాలిన్, రోహిత్ , ఫసి, వసీం అక్రమ్, సాయి, నామాల సిద్దులు గౌడ్, మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంపై మహాశివరాత్రి నవరాత్రోత్సవాల ఏర్పాట్లను సెంట్రల్‌జోన్ డీసీపీ అబ్దుల్ బారీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల పార్కింగ్, క్యూలైన్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు, చైర్మన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్‌రెడ్డి, నార్లగిరి కుమార్, బుర్ర సంధ్యారాణి, బొల్లికొండ వినోద్, గాండ్ల భిక్షపతి, దండిగం రాజు పాల్గొన్నారు.

సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



రఘునాథపల్లి: తలపై పూజా సామగ్రితో వస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపలి: ధర్మ స్థాపన, బంజారాల అభివృద్ధికి పాటుపడిన సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా బుధవారం మండల పరిధి మంగళిబండతండా కోయల్‌ఘడ్ క్షేత్రంలో ఉత్సవ కమిటీ నియోజకవర్గ చైర్మన్ మాలోతు రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. లంబాడీలను ఏకం చేసి ఆదివాసీలను కలుపుకొని బ్రిటిష్‌వారిపై పోరాటం చేసిన మహనీయుడు సేవాలాల్ అని.. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. గిరిజన తండాలను జీపీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పూజారి రమేష్‌మహరాజ్, సర్పంచ్‌లు కొంకీస పద్మ ప్రకాశ్‌రెడ్డి, బానోతు జేతురాం, కొర్ర రాజేష్‌నాయక్, మడ్లపల్లి సునిత, మమత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో చెక్కుల పంపిణీ..

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదిముబాకర్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబిశ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీటీసీలు జ్యోతి, రజితయాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో జఫర్‌గఢ్ జీపీ సర్పంచ్ బల్లెపు నర్సింగరావు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

సేవాలాల్ మహరాజ్ జయంతి

నర్మెట: సద్గురు శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను పలు పార్టీల ఆధ్వర్యంలో గిరిజనులు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్దన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోత్ రాంకోటి, సర్పంచ్ రజితా రవి, ధరావత్ వినోద్, పినింటి శ్రీనావస్ రెడ్డి, బండి శ్రీనివాస్, బీమ్లా నాయక్, కిషోర్, జుంలాల్, కొంచె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..



పాలకుర్తి: టీఎస్‌కే తండాలో..

పాలకుర్తి: మండలంలోని టీఎస్‌కే తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు భూక్య తిరుపతి, పూజారి మంగ్యా నాయక్ ఆధ్వర్యంలో భోగ్ భండారో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్ సింగ్, సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రవి రాథోడ్, రమేష్ నాయక్, ఆలయ వైస్ చైర్మన్ బాలు నాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్ దిష్టిబొమ్మ దహనం సరికాదు



కలెక్టర్‌కు సంఘీభావం తెలుపుతున్న ఉద్యోగులు, సంఘాల ప్రతినిధులు

జనగామ: బాణాపురం డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుల్లో నిజా నిజాలను తెలుసుకోకుండా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని ఉద్యోగ సంఘాలు అభిప్రాయపడ్డారు. బుధవారం గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘాలతో పాటు పలువురు ఉద్యోగులు కలెక్టర్‌ను కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. నిత్యం ప్రజలతో మమేక మవుతూ, సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటున్న కలెక్టర్ దిష్టిబొమ్మ దహనం చేయడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎండి అమ్జద్అలీ, ప్రధాన కార్యదర్శి ఎన్.కొర్నెలియేస్, ఆర్డీఓ సీహెచ్. మధుమోహన్, డీఆర్డీవో గైదూరు రాంరెడ్డి, సీపీఓ ఇస్మాయిల్, బీసీ వెల్ఫేర్ రవీందర్, ఈడీఎస్‌సీ కార్పొరేషన్ డాక్టర్ వెంకన్న, డీఏఓ వినోద్ కుమార్, డీసీఎస్ రోజారాణి, హార్టికల్చర్ అధికారి కేఆర్ లత, డీఐసీ జీఎం రమేష్, ఇన్‌చార్జ్ డీపీఓ వసంత, అధికారులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

దేవరుప్పుల : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. బుధవారం మండలంలోని కామారెడ్డిగూడెంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ బిల్లా అంజమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యేల అనిల్‌కుమార్, టెక్నీషియన్ బొబ్బిలి, ఉప సర్పంచ్ మరాటి కృష్ణ, గ్రామ కార్యదర్శి అంజలీ, వార్డు సభ్యులు,అనుబంధల శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



కంటివెలుగు ప్రారంభోత్సవంలో ఎంపీపీ

కాలిన స్టార్టర్లు, మోటార్లు



జఫర్‌గఢ్: మండలంలోని సాగరం శివారులో 11 కేవీ విద్యుత్ లైన్ తీగలు ఎల్‌టీ విద్యుత్ లైన్ తీగలపై బుధవారం ఉదయాన్నే పడడంతో 15 మంది రైతులకు సంబంధించిన స్టాటర్లు, మోటర్లు కాలిపోయాయని బాధిత రైతులు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో వారు మాట్లాడారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులకు సంబంధించిన మోటర్లు, స్టార్టర్లు కాలిపోయినట్లు వారు తెలిపారు. తక్షణమే విద్యుత్ శాఖ నుంచి తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ విషయమై సంబంధిత ఏఈకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధిత రైతులు కుమార్, పిట్ట వీరన్న, వెంకటనర్సు, కత్తుల అనిల్, రమేష్, ఎస్ బుచ్చయ్య ఉన్నారు.

నివాళి



జనగామ: పట్టణ బీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి జైన రమేష్ తండ్రి యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కాగా, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతో జనగామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, గౌరవ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిచంద్ర గుప్త, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నవీన్‌గుప్తా ఉన్నారు.

తెలంగాణలో రాబందుల ప్రభుత్వం



నర్మెటలో మాట్లాడుతున్న దశమంతరెడ్డి

నర్మెట: తెలంగాణలో రాబందుల ప్రభుత్వం రాజ్యమేలుతోంది.. ప్రజల గోస పట్టించుకోకుండా సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన సాగిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. 'ప్రజా గోస – బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి మలక్‌పేట, హన్మంతాపూర్, నర్మెట, గండిరామారం గ్రామాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న ముఖ్యమంత్రి ధరణి పేరుతో ఉన్న భూములు లాక్కుంటున్నాడు.. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ హామీ అటకెక్కి పొలాలు ఎండిపోతున్నాయి.. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు.. రుణమాఫీ ఊసేలేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు ధరావత్ రాజు, కేవీఎల్ఎన్.రెడ్డి, బేజాడి బీరప్ప, కె.శ్రీనివాస్, బల్ల శ్రీనివాస్, రామ్‌కోటి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్, రాజు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని.. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. బుధవారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన శక్తి కేంద్ర కార్నర్ సమావేశాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కరుణాకర్, గణేష్, కర్ణాకర్‌రెడ్డి, నవీన్‌కుమార్, అఫ్జల్, గద్ద రాజు, పోతుల వెంకటేష్, యాదగిరి, జలేందర్, ఉమేష్, రమేష్, మహిపాల్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించాడని బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీమన్నారాయణపురంలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, మండల అధ్యక్షుడు వల్లాల వెంకటేష్‌యాదవ్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ పాశం వెంకట్‌రెడ్డి, జిల్లా అధికారప్రతినిధి మంద వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

నిధులు కేంద్రానివి.. ప్రచారం రాష్ట్రానిది

లింగాలఘణపురం: గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంటే రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తన నిధులంటూ ప్రచారం చేసుకుంటున్నాడని రాష్ట్ర నాయకుడు కేవీఎల్ఎన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కళ్లెంలో నిర్వహించి శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ఉన్నారు.

అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధిని ఎమ్మెల్యే రాజయ్య పూర్తిగా విస్మరించారని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ పేర్కొన్నారు. మండలంలోని రఘునాథ్‌పల్లిలో బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు తౌటి సురేష్‌గౌడ్, నాయకులు బుర్ర తిరుపతి, కొరుకోప్పుల నాగేష్‌గౌడ్, రడపాక ప్రదీప్, ఇల్లందుల సారయ్య పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తిటౌన్: హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండలానికి వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దివ్యాంగ విద్యావంతుడు నాగరాజును పరామర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని దివ్యాంగుడు నాగరాజు ఇంటికి వెళ్లి టీపీసీసీ చీఫ్ మాట్లాడారు. కేయూలో ఉన్నత విద్యను పూర్తి చేసిన దివ్యాంగుడైన నాగరాజు నియామకాలు లేక నిరుద్యోగునిగా మారాడని రేవంత్ పేర్కొన్నారు. నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నాగరాజు లాంటి విద్యావంతుల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని స్వయంభూ శ్రీ సిద్దేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను నేడు (గురువారం) నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు గంగపూజతో ప్రారంభమై ఋత్విక్‌కరణం, ఆవాహన దేవత పూజ, పంచామృత శతరుద్రాభిషేకము, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ పూజలు ఉంటాయన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు. అలాగే మహా శివరాత్రి రోజున శివపార్వతుల కల్యాణానికి మండపాన్ని కూడా అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలచా రంగు రంగుల లైట్లతో స్వాగత తోరణాలు, పలు దేవతల ప్రతిమల ఆర్చీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఆలయ ప్రధాన పూజారి ఓం నమ శివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యుద్దీపాలతో అలంకరించిన సిద్దేశ్వరాలయం

ఆర్థికసాయం



రఘునాథపల్లి: రామరాయనిబంగ్లాలో బుధవారం గ్రామానికి చెందిన మద్దెల పెద్ద యాదగిరి (70) అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, సర్పంచ్ బక్క యాదగిరి.. అంత్యక్రియల కోసం బాధిత కుటుంబ సభ్యులకు రూ 5 వేల ఆర్థిక సాయం అందజేసి దాతృత్వం చాటారు. ఉప సర్పంచ్ మారబోయిన మమతసుధీర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మీదికొండ టు ప్రగతిభవన్ వరకు పాదయాత్ర

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని మీదికొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, కడియం యువసేన సభ్యుడు పాదల రాజు సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మీదికొండ నుంచి ప్రగతిభవన్ వరకు పాదయాత్రను బుధవారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలో సర్పంచ్ నాగరబోయిన మణెమ్మయాదగిరి, బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. స్వయంగా సీఎంను కలిసి శుభాకాంక్షలు చెప్పాలనే లక్ష్యంగా మీదికొండ నుంచి ప్రగతిభవన్ వరకు 115 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.

నీరు వెళ్లేలా చర్యలు చేపట్టండి

రఘునాథపల్లి: అశ్వరావుపల్లి రిజర్వాయర్ పంగిడి చెరువు ఆయకట్టుకు తూము గుండా సరిపడా నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అధికారులకు సూచించారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్ చెరువు తూము గుండా దిగువకు సరిపడు నీరు బయటకు రాకనాట్లు ఎండుతున్నాయని ఆయకట్టు రైతులు ఆందోళన చేసిన విషయం విధితమే. ఈ సమస్య ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య దృష్టికి కూడా తీసుకెళ్లారు. స్పందించిన ఆయన తూముకు మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గజ ఈత గాళ్లతో తూము మరమ్మతులు చేపట్టగా బుధవారం ఎమ్మెల్యే రాజయ్య పనులు పరిశీలించారు. తూము ముందు భాగంలో ఉన్న ఫీట్ పైపుకు చెత్తా చెదారం ఏదైనా అడ్డొచ్చి ఉంటుందని అధికారులు వివరించగా .. ఏది ఏమైనా సరిపడా నీరు దిగువకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూముకుంట్ల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపేటలో స్వయంపాలన దినోత్సవం

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో పాఠశాల విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులతో ప్రార్థన చేయించారు. అనంతరం తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఉత్తమ విద్యాబోధన చేసిన విద్యార్థులను ఉన్నారు.



స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజా సమస్యలు పట్టించుకోని కలెక్టర్



మాట్లాడుతున్న సోమయ్య

జఫర్‌గఢ్: కలెక్టర్ శివలింగయ్య ప్రజా సమస్యలు పట్టించుకోకుండా అధికార పార్టీకి తొత్తుగా పని చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో సీపీఎం కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ శివలింగయ్య ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కుర్చీకి పరిమితమై పాలన సాగిస్తున్నారన్నారు. పేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నల్లతీగల శ్రీనివాస్, కాట సుధాకర్, సిద్దం సోమయ్య, ఎస్‌కే ఎరాకబల్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

జనగామ రూరల్/తరిగొప్పుల/బచ్చన్నపేట/రఘునాథపల్లి: : టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పుట్టిన రోజు సందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 50 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, ధర్మ సంతోష్‌రెడ్డి, లింగాజీ, ఇందిరా, రవీందర్, రవి, ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు బుధవారం తరిగొప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం ఎదుట కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. శ్రావణ్‌రెడ్డి, పలుచాని రమేష్, అర్జుల అరుణ్‌రెడ్డి, శివకుమార్, దామెర థామస్, కర్ణాకర్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిన్న నాగేష్ ఆధ్వర్యంలో పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరి కొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఎంపీటీసీలు పేర్నె ఉషారవి, తూడి విజయ సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలను బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్‌లోని శ్రీ సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.



జనగామ రూరల్: రక్తదానం చేస్తున్న నాయకులు

అన్నదానం

స్టేషన్‌ఘన్‌పూర్: టీపీసీసీ తొలి అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో యాచకులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ సాగునీరు, ఐటీ రంగాల కోసం పొన్నాల విశేషంగా కృషి చేశారన్నారు. మేకల మల్లేష్, కోల శ్రీనివాస్‌గౌడ్, కోరుకొప్పుల మధు, అరుణ్, పాపయ్య, రాజేష్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

చిల్పూరు: లింగంపల్లి సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఏదునూరి రవీందర్ బుధవారం ఎమ్మెల్యే రాజయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, భూక్య రమేష్ నాయక్, రచ్చ రవీందర్, కొండ కనుకయ్య, రావులపల్లి వెంకన్నలతో కలిసి మాట్లాడుతూ గతంలో గ్రామాభివృద్ధికి రూ. 90 లక్షలు మంజూరు చేశారని, మరింత అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

మడికొండ: ఎన్ఆర్ఐ తక్కళ్లపల్లి అరవిందరావు జన్మదినం సందర్భంగా అరవింద్ యువసేన ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకుడు చందరాజు సునీల్, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం బి.రవీందర్, ఉపాధ్యాయులు హరి, రవీందర్, సుమ, సోమయ్య, స్థానికులు వెంకటయ్య, మహేష్, కడారి దేవయ్య, సాంబయ్య, యూత్ నాయకులు సోమారపు దాసు, కృష్ణంరాజు, అమృత్, వినయ్, గిరిధర్, భరత్, తిరుపతి, రమేష్, మహేందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు

మడికొండ: కాజీపేట మండలంలోని పలు గ్రామాల్లోని శివకేశవ ఆలయాలు మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. గురువారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు మెట్టుగుట్టపై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కార్యనిర్వాహణధికారి శేషభారతి, చైర్మన్ దువ్వ నవీన్.. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే చలువ పందిళ్లు వేసి ఆలయాలకు రంగులద్ది విద్యుత్ దీపాలను అమర్చారు. మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఉదయం మేలుకొలుపు, 4.30గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 9గంటల వరకు అర్చనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. రాత్రి 8గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.